# ఈజిప్ట్  రాష్ట్రపతి భారత్ అధికార పర్యటన (సెప్టెంబర్ 1-3, 2016)

ఆగష్టు 24, 2016

భారత రాష్ట్రపతి హిస్ ఎక్సెలెంసి శ్రీ ప్రణబ్ ముఖర్జి ఆహ్వానం మేరకు, అరబ్ రిపబ్లిక్ ఆఫ్ ఈజిప్ట్ రాష్ట్రపతి, హిస్ ఎక్సెలెంసి Mr అబ్దెల్ ఫట్టాహ్ అల్ సీసి సెప్టెంబర్ 1 నుండి 3 తారీఖులలో భారత్ కు అధికార పర్యటన పై రానున్నారు.  రాష్ట్రపతి అల్ సిసి తో పాటు మంత్రులు, అధికారులు మరియు వాణిజ్య నేతలతో కూడిన దేలెగేషన్ వస్తుంది.

ఈ పర్యటనలో, భారత రాష్ట్రపతి రాష్ట్రపతి అల్ సిసి ను స్వాగతిస్తారు మరియు ఆయన గౌరవార్థం విందు ఏర్పాటు చేస్తారు.  భారత ఉప రాష్ట్రపతి హిస్ ఎక్సెలెంసి శ్రీ మహమ్మద్ హమీద్ అన్సారీ ఆయనను వెళ్ళి కలుస్తారు.  భారత ప్రధాన మంత్రి హిస్ ఎక్సెలెంసి శ్రీ నరేంద్ర మోది రాష్ట్రపతి అల్ సిసి తో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు మరియు వారి కోసం లంచ్ అతిధ్యం ఇస్తారు.  భారత విదేశాంగ మంత్రి హర్ ఎక్సెలెంసి శ్రీమతి సుష్మా స్వరాజ్ ఆయనను వెళ్ళి కలుస్తారు.  ఈ పర్యటనలో రాష్ట్రపతి అల్ సిసి భారత మరియు ఈజిప్ట్ వాణిజ్య నేతలతో సమావేశమవుతారు.

భారత్ మరియు ఈజిప్ట్ ల మధ్య, చారిత్రాత్మక మరియు ప్రజల మధ్య వున్న గట్టి సంబంధాలతో కూడి మరియు ప్రపంచ శాంతి మరియు అభివృద్ధి దోహద పడుతున్న మంచి బంధాలు వున్నాయి.

న్యూ ఢిల్లీ
ఆగష్టు 24, 2016